



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 20 జనవరి 2025 | పేజీలు 8




## దండమూడి అనంద్‌బాబుకు నివాళులర్పించిన వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం గోపాపురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు దండమూడి సంధ్యా రాణి భర్త దండమూడి ఆనంద్ బాబు మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. ఆనంద్ బాబు కి తెలుగుదేశం పార్టీ ఎ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యత గా తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోసించే వారు అని అన్నారు. గోపాపురం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటుపడిన ఆనంద్ బాబు ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,రాణీ, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంద్‌బాబుకు నివాళులర్పించిన నామన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం గోపాపురం తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయ కురాలు దండమూడి సంధ్యారాణి భర్త దండమూడి ఆనంద్ బాబు మరణం తమకు వ్యక్తిగతంగా తీరని లోటు అని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ అన్నారు. గోపాపురం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడిన ఆనంద్ బాబు ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## యోగి వేమన జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యోగివేమన జయంతి సందర్భంగా వివేకానంద కాలనీలో బాలినేని మాధవి చౌదరి కళ్యాణ మండపంలో ఆదివారం యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా జి. శాంతారామ్ మాట్లాడుతూ ఆయన కవితలు సరళమైన భాష యాసలను కలిగి ఉంటాయన్నారు. కార్యక్రమంలో వివేకానంద కాలనీ అధ్యక్షులు ప్రసాద్, సభాధ్యక్షులు గోపీచంద్, కార్యదర్శి శ్రీధర్, ధృతి కన్వీనర్ చాపల సుబ్రహ్మణ్యం, అల్లాడి రవికుమార్, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, దేవి రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సావిత్రిబాయి పూలే జాతీయ పురస్కారాలు అవార్డు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం భట్టిప్రోలు లోని మాత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయిను లైన బూర్లె అరుణకుమారి మరియు కొత్త సాయి లక్ష్మి మణి దీపికకు సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డును ఎస్పీ ఎల్ టి ఓ వారి ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించడం జరిగింది. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో మొత్తం182 మంది మహిళలకు అవార్డులు అందించడం జరిగినదని నిర్వాహకులు తెలిపారు.

## యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారుండరు: సంయుక్త కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారుండరని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ఆదివారం యోగివేమన చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ పూల మాలవేసి జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, యోగివేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త, కవి అని అన్నారు. వారి కవితలు సరళమైన భాష, స్థానిక యాసలను కలిగి ఉంటాయన్నారు. అందుకే వారి కవితలు పరిస్థితి చెందాయని అన్నారు. తెలుగువారు వేమన పద్యాలను వల్లేవేస్తూ ఉంటారని అన్నారు. యోగి వేమన జీవిత చరిత్రపై చలనచిత్రం కూడా నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.వి.శివలీల, సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్‌షా గోబ్యాక్: సిపిఐ



రేపల్లే, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచిన అమిత్ షా గో బ్యాక్ అంటూ సిపిఐ, సిపిఐ (ఎంఎల్) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పేటేరు గ్రామంలో అదివారం ఎర్రజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు అమిత్ షా గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హెూం శాఖ మంత్రి అమిత్ షా పదవి ప్రమాణ స్వీకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంపై చేసిన విషయం గుర్తు లేదా అని వారు ప్రశ్నించారు. అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవహేళనగా మాట్లాడిన అమిత్ షా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను కొనియాడుతుంటే మన దేశంలో మాత్రం బిజెపి ప్రభుత్వం తన మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడం కోసం అంబేద్కర్ ను అవమాన పరుస్తూ అవహేళనచేస్తుందని బాలాజీ, వెంకట్రావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విద్యేషాలను రెచ్చగొడుతూ కులాల మధ్య చిచ్చుపెడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తోందని ఆరోపించారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బాలాజీ, వెంకటరావు లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) నాయకులు దొంతు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, చందోలు ప్రసాద్, బేతపూడి ఎసుపాదం, సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఎఐవైఎఫ్ నాయకులు వి. శ్రీనివాసరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిడబ్ల్యూజెఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా వేణుగోపాలరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు సమాఖ్య బాపట్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా భట్టిప్రోలుకి చెందిన యర్రంశెట్టి వేణుగోపాలరావు ఎంపికయ్యారు. ఏపిడబ్ల్యూజెఎస్ సమాఖ్య జిల్లా సమావేశం ఆదివారం భట్టిప్రోలులోని టిఎమ్‌రావు ఉన్నత పాఠశాల అసెంబ్లీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కుంచె వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు చల్లగుండ్ల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వాలు ప్రకటనలు చేశాయని,కానీ ఆచరణలో విఫలం చెందారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టికి మీడియా సమస్యలు యూనియన్ తరపున తెలియజేస్తామని, సంఘటితంగా పోరాడి సాధించుకుందామన్నారు. ముఖ్యంగా విలేఖరులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్,ఇండ్ల స్థలాలు మంజూరు,50 ఏళ్లు నిండిన ప్రతీ సీనియర్ జర్నలిస్టులకు ప్రక్క రాష్ట్రంలో ఇస్తున్న విధంగా ఫించ్ న్లు తదితర ప్రధాన డిమాండ్స్ సాధనకోసం పోరాడటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు కాటా రామారావు, కార్యదర్శి గోరంట్ల సురేష్‌బాబు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కే.సాల్మన్ రాజు, రాచా బత్తుని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలరావు తదితరులు యూనియన్ బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. యూనియన్‌తో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క సమస్యపైనా పోరాడదా మన్నారు. అనంతరం సమాఖ్య క్యాలెండర్ ను ఆర్ కే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయా మండలాల విలేకరులతో పాటు సమాఖ్య జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: స్థానిక టి ఎమ్ రావు ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరం లో 10వ తరగతి చదువుకున్న వారంతా 38 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు.అప్పటి తీపి గుర్తులు సమ్మేళనం లో ఒకరికి ఒకరు గురు చేసుకుని ఆనంద పరవశ మ య్యారు.చదుకున్న రోజులలో ఉన్న ఆత్మీయత ఎక్కడా వారిలో తగ్గని విధంగా కలిసి పోయారు.కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన ఆనందాన్ని పంచుకున్నారు.మళ్లీ ఇటువంటి సమ్మేళనాలు ప్రతీ ఏటా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది కుటుంబసభ్యులతో పాల్గొన్నారు. కార్యక్రమంలో వేల్పూరి నాగేశ్వరరావు,రావూరి శ్రీనివాసరావు,కూరాళ్ల రవికుమార్, మాటూరు ఉమాసంకర్,బి హెచ్ వరలక్ష్మి,శాంత,రాధిక, గీతాభావాని,బి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పుస్తక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో లాభాలను అందించడంతో పాటు, భూసారాన్ని పరిరక్షించే ప్రకృతి వ్యవసాయం పాలేకర్ విధానం పుస్తకం పట్ల అందరికీ అవగాహన ఉండాలని, ఈ దిశగా ఎంతో పరిశోధన చేసి అర్థవంతమైన పుస్తకాన్ని రైతు సోదరులకు అందించిన సీనియర్ జర్నలిస్టు, వాచకం - పక్షపత్రిక సంపాదకులు చీకటి త్రినాధులు చేసిన కృషి ప్రశంసనీయం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం వివేకానంద కాలనీ లోని బాలినేని మాధవి చౌదరి కళ్యాణ మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో రచయిత చీకటి త్రినాథులు, జి. శాంతారామ్, వివేకానంద కాలనీ అధ్యక్షులు ప్రసాద్, పూర్వ అధ్యక్షులు గోపి చంద్ తదితరులు ప్రకృతి వ్యవసాయం పుస్తకాన్ని ఆవిష్కరించారు. రైతులకు సమగ్ర సమాచారం అందిస్తూ రైతులకు ప్రకృతి సేద్యానికి చేతి కర్ర లాగా ఈ పుస్తకం ఉపకరిస్తుందని వారు వ్యాఖ్యానించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమరప్పాడులో ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, యాదవ్ అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## గడువులోపు త్రైమాసిక పనులు చెల్లించండి

**- డిటిఓ పరంధామరెడ్డి**



బాపట్ల మేజర్ న్యూస్: సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు గాను ఈ త్రైమాసిక పన్నును వారం రోజులు ముందుగానే చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 31.03.2025 క్వార్టర్ కు సంబంధించి ఈ నెల 31 లోపు చెల్లించవలసిన పన్నులను నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సాఫ్ట్ వేర్ ద్వారా చెల్లించ వలసి ఉన్నందున ఇ .కె .వై .సి, మండల్ మాపింగ్ లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వాహన యజమానులను ఆయన కోరారు. లేని యెడల పన్ను చెల్లించుట వీలు కాదని ఆయన అన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో వాహన కేసులు బకాయి ఉన్న యెడల పన్ను చెల్లించుట వీలు కాదని వాటిని వెంటనే క్లియర్ చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయాలను దృష్టి లో ఉంచుకుని ఆఖరి రోజు వరకు వేచి ఉండకుండా సాంకేతిక సమస్యలను అధికమించేం దుకు గాను వారం రోజులు ముందుగానే ఈ త్రైమాసిక పన్నును చెల్లించాలని రవాణా వాహన యజమానులను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కోరారు.

## నేడు ఉల్లాస్ ప్రొగ్రాంపై సమావేశం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మహిళల అక్షరాస్యతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమానికి సంబంధించి నేడు వాలంటీర్ టీచర్స్ (విటి)కి, విఓఏలకు మండల మహిళా సమాఖ్య ఆఫీసులో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివారం వెలుగు ఏపియం తూమాటి రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉదయం 10గంటలకు సిబ్బంది, విటిలు, విఓఏలు అందరూ హాజరుకావాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్తుపై విషప్రచారం

- జగన్ పాలనలో విద్యుత్తు వ్యవస్థ విధ్వంసమయం
- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సూర్యఘర్ పథకం అమలు
- విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం అంటూ ప్రజలను మోసం చేసి గత ఐదేళ్లు అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టడమే కాకుండా.. ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్ విషయంలోనూ విష ప్రచారం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు అంటూ వైసీపీ నేతలు సాక్షి పత్రికలో ప్రచారం చేయడాన్ని మంత్రి ఖండించారు. గత ఐదేళ్లు విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్.. దానిని విధ్వంసం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్‌తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా కూటమి ప్రభుత్వం అందించడాన్ని చూసి సైకో జగన్ తట్టుకోలేకపోతున్నాడన్నారు. ఫీడర్ లెవల్‌లోనే రైతులకు అందుతున్న నాణ్యమైన విద్యుత్‌ను జగన్ అండ్ కో వైసీపీ బ్యాచ్ తమ అసత్య ప్రచారాలతో అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని త్వరలోనే రాష్ట్రం అంతటా అమలు చేస్తామని ప్రకటించారు. అదే విధంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామని తెలిపారు. ఎటువంటి అదనపు భారాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుతో జగన్ కు వచ్చిన నష్టమేంటే ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి సవాలు విసిరారు.

**జగన్ విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి**

గత ఐదేళ్ల పాలన సాక్షిగా... జగన్ చేసిన విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి కూడా వెళ్లిందని మంత్రి చేశారు. దేశంలో జరిగే అభివృద్ధి సంబంధ విప్లవాత్మకమైన మార్పులను అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని వెల్లడించారు. అదే విధంగా ఎటువంటి మంచి పథకంపై అయినా విషం చిమ్మి వ్యవస్థలను నాశనం చేసే విషయంలో జగన్ ముందుంటాడని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జగన్ గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా అంటూ వైసీపీ నేతలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిక పథకాలైన సూర్య ఘర్, పీఎం కుసుమ్ అమలుతో విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సూర్యఘర్ పథకంలో విద్యుత్ గృహ వినియోగదారులకు, పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సంబంధించి వ్యవసాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అందడంతో పాటు మిగులు కరెంట్ ను గ్రిడ్ కు పంపి వినియోగదారులు ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. పథకాలు పూర్తిస్థాయి అమలు తరువాత వాటి ప్రయోజనాలు మరింతగా ప్రజలకు చేరతాయని మంత్రి స్పష్టం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుని ప్రజలకు లబ్ధి చేకూరేలా వాటిని అమలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ మూకలు సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని సంక్షేమ పథకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి విష ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

# సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యులు ముందుండాలి

**ఆర్యవైశ్యులకు అండగా ఉంటా - శ్రీరామమూర్తి ప్రమాణ స్వీకారంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు సమాజ అభివృద్ధిలో ముందుండాలని, ఐక్యమత్యంతో ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కోరారు. మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు అమర శ్రీరామమూర్తి ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో ముందుండాలని, పేద కుటుంబాల్లోని విద్యార్థులకు చేయూతనిస్తూ ఉన్నత విద్యావంతులు చేయాలని కోరారు. తాము సంపాదించిన దాంట్లో కొంత భాగంగా సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని కోరారు. ఐక్యమత్యంతో కలసి ఉండి తోటి వారికి సహాయపడాలని కోరారు. అదే విధంగా మహిళాలు తమ వంతుగా సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ముందుగా వేంపాడు గ్రామంలో వెలిసిన ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్నారు. నూతన కమిటీ వర్గ సభ్యులందరిని అభినందించి, అన్ని సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందు ఉండాలని కోరారు. నూతన ఆర్యవైశ్య కమిటీ మాజీ మంత్రి శిద్దా రాఘవరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కోట హనుమంతరావు, మాజీ ఎ.యం.సి చైర్మన్ సూరే సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు దేవత మహానంద సింగరకొండ శ్రీ ప్రసనంజనే స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కోట శ్రీనివాస కుమార్, అద్దంకి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి స్వామి దేవాలయం చైర్మన్ ఉటుకూరి రామ కోటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస రావు, అమర బాను ప్రకాష్, తెలుగుదేశం సుబ్బయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు, దేసు ప్రసాద్, పులికొండ శ్రీనివాసరావు, నాగసూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ రాము పోరాటం ఫలించేనా?



బాపట్ల, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ సాంఘిక బాలికల వసతి గృహము అన్యక్రాంతం చేసుకుని వెదుళ్ళపల్లి పంచాయితీ స్వాధీన పరుచుకొని పెద్దలు జేబులు నింపుకుంటున్నారని, కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారని దీనిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. బాపట్ల గిరిజన సాంఘిక సంక్షేమ హక్కుల పోరాట నాయకుడు దేవరకొండ రాము. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామం మురకుండపాడు రైల్వే గేట్ వద్ద పంచాయతి గిరిజన బాలికల హాస్టల్ 1991లో ప్రారంభించి కొంతకాలం వసతి గృహం నడిపిన తరువాత బాపట్ల సాంఘిక సంక్షేమ శాఖ ఇనీగ్రేటెడ్ వసతి గృహమునకు తరలించారని కొంతకాలం ఖాళీగా ఉంది, ఖాళీగా ఉన్న భవనమును వెదుళ్ళపల్లి పంచాయతీ వారు హ్యాండోవర్ చేసుకొని పంచాయితీ పూల విక్రయాలకు, కూరగాయల విక్రయాలకు చేపల మార్కెట్ నిర్వహిస్తున్నారు. గిరిజన బాలికల హాస్టల్ ని విచ్చలవిడిగా పాడు చేస్తూ నాశనం చేస్తున్నారు, దానికి గ్రామస్తులు కొంతమంది నాయకులు ప్రభుత్వ అధికారులకి తెలియపరిచి ఈ గిరిజన హాస్టల్ ని బాపట్ల జిల్లా గిరిజన ట్రైబల్ డిపార్ట్మెంట్ వారికి హ్యాండోవర్ చేయమని బాపట్ల జిల్లా కలెక్టర్ తెలియజేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా ట్రైబల్ డిపార్ట్మెంట్కి హ్యాండోవర్ చేయమని పంచాయతీ జిల్లా పంచాయతీ ఆఫీసర్ కి ఆదేశించి ఉన్నారని, జిల్లా పంచాయితీ ఆఫీసర్ కూడా డిసెంబర్ 31 వ తారీఖున హ్యాండోవర్ చేస్తామని చెప్పి ఇంత వరకు హ్యాండోవర్ చేయలేదు ఇప్పుడు జనవరి నెల కొత్త సంవత్సరం వచ్చినా బిల్డింగ్ ని హ్యాండోవర్ చేయకుండా జిల్లా పంచాయతీ అధికారి రమేష్ బాబు బాపట్ల మండల ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శరత్ బాబు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ ఇవాళ ఇస్తాం రేపు ఇస్తామని జిల్లా ట్రైబల్ అధికారిని నాయకుల్ని ఆఫీసు చుట్టూ ఊరక తిప్పుకోవడం జరుగుతుంది. దీంట్లో ఏ కుంభకోణో ఈ బిల్డింగ్ మీద ఎన్ని సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలు నుంచి వాళ్లు 20 లక్షల సుమారు వసూలు చేస్తూ గవర్నమెంట్ బిల్డింగ్ మీద వాళ్ళు సంపాదించుకుంటూ ఆ బిల్డింగు ఇంతవరకు హ్యాండోవర్ చేయడం లేదు అధికారులు చెప్పినా కూడా ఎటువంటి చర్య తీసుకోవటలేదు తక్షణమే ఈ బిల్డింగ్ ని జిల్లా ట్రైబల్ డిపార్ట్మెంట్కి హ్యాండోవర్ చేయాలని గ్రామస్తులు ప్రజా సంఘాలు ట్రైబల్ కమిటీ వాళ్లు రిటైర్డ్ ఎంప్లాయిస్ కమిటీ వాళ్ళు గ్రామ కమిటీ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు, ఈ యొక్క భవనాన్ని ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయకపోతే తక్షణమే మేము మాకు హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ సిద్ధాంతం ప్రకారం న్యాయపోరాటానికి వెళ్లాల్సి వస్తుంది అని హెచ్చరించారు బాపట్ల ట్రైబల్ లీడర్ దేవరకొండ రాము.



# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శిద్దా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పులికొండ శ్రీనివాస రావు, నాగలక్ష్మి దంపతుల కుమార్తె ప్రియాంక, సాయి ప్రదీప్‌ల వివాహం ఇటీవల జరిగింది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆదివారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీనివాసరావు కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావును శ్రీనివాసరావు దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ.యం.సి చైర్మన్ సూరే సుబ్బారావు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.









గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా ఆదివారం సిమ్లాలోని పలు ప్రాంతాలను కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు సందర్శించారు.


అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల
ఆశాజ్యోతి, నిత్యశ్రామికులు, మా డైనమిక్ లీడర్
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
Damacharla Janardhan Anna
పోతంశెట్టి పవన్‌కుమార్
వి.వి. ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్


టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,
ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday MLA SIR
జిల్లా సమాఖ్య, డీ.పీ.ఎం.యూ సిబ్బంది,
ఏరియా కో-ఆర్డినేటర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్స్,
కమ్యూనిటీ కో-ఆర్డినేటర్స్, గ్రామ సంఘ సహాయకులు
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - వెలుగు
ప్రకాశం జిల్లా, ఒంగోలు


ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
మా యంగ్ & డైనమిక్ లీడర్
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
BOSS
యం. ధనుంజయరావు
ఒంగోలు
పి. బాలక్రిష్ణ
ఒంగోలు
యస్. వెంకట్ చౌదరి
ఒంగోలు

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కూటమి పెద్దపీట



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు టిడిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ఆర్య వైశ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని వేంపాడు వద్ద గల ఆజనేయస్వామి దేవస్థానంలో ముండ్లమూరు మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు అమర శ్రీరామ్ మూర్తి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాకర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలన్నా, వ్యాపారాలు అభివృద్ధి చెందాలి అన్నా ఆర్యవైశ్యుల పాత్ర కీలకం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాపారాలకు కేరాఫ్‌గా ఆర్యవైశ్యులు ఉన్నారు. అంటే అతిశయోక్తి లేదు. ఏ గ్రామంలో చూసిన ఆర్యవైశ్యులు వ్యాపారం చేస్తూ ఆ గ్రామ అభివృద్ధికి, ఆ ప్రాంతా అభివృద్ధికి దోహద పడుతుంటారు. మారిన కాలంలో ఆర్యవైశ్యులకు ధీటుగా కొందరు వ్యాపారంలోకి వచ్చినప్పటికీ, ఆర్యవైశ్యులకు ఉన్న కమిట్మెంట్ ఇతర వర్గాలకు ఉండదని నా అభిప్రాయం. మాజీ ముఖ్య మంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి ,వర్ధంతి కార్యక్రమాలలో కూడా గత ముఖ్యమంత్రి పాల్గొనే పరిస్థితుల్లో లేరంటే ఆర్యవైశ్యులపై గత ప్రభుత్వం ఎంత కక్ష సాధింపు చేపట్టిందో మీరంతా తెలుసుకోవాలి. జే టాక్స్‌లతో పాటు స్థానికంగా ఉండే ఎమ్మెల్యేల టాక్స్‌లు కూడా ఎక్కువైపోయి వ్యాపారస్తులకు అభద్రత పెరిగిపోయి వ్యాపారాలన్నీ మానేసి పక్క రాష్ట్రాలకు పారిపోయిన దౌర్భాగ్య పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంత రావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు సూరే సుబ్బారావు, కోట శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు దేవతి మహానంద, ఉటుకూరి రామ కోటేశ్వరరావు, ఆర్యవైశ్య టిడిపి నాయకులు బొగ్గవరపు సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించకుండాపోయిన వ్యక్తి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంకు చెందిన మారం శివ కోటి రెడ్డి ఈ నెల 13 నుండి కనపడటం లేదని అతని సోదరుడు వెంకట రమణారెడ్డి ఈ నెల 18న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 13న శివ కోటి రెడ్డి కొత్త పల్లి గ్రామంలోని తన భార్య దగ్గరకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు. అప్పటి నుంచి తన అన్న కనిపించడం లేదు అని మారం వెంకట రమణ రెడ్డిపిర్యాదు చేయగా శనివారం దర్శి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినారు. ఆదివారం 9గంటల సమయములో రాజంపల్లి గ్రామానికి చెందిన కల్లూరి వెంకటేశ్వర్లు, అనే వ్యక్తి 112 నంబర్‌కు ఫోన్ చేసి రాజంపల్లి నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్‌లోని పొలాల సమీపంలోని చెరువులో గుర్తు తెలియని ఒక పురుష మృతదేహం ఉన్నదని, మృతదేహం సమీపములో బుల్లెట్ మోటార్ సైకిల్ పడి ఉందని పేర్కొన్నారు. అంతత పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది ఈ విషయాన్ని దర్శి పోలీస్ స్టేషన్ ఎస్ఐకి తెలియపరచగా, వెంటనే ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి దర్శి పట్టణానికి చెందిన మారం శివకోటి రెడ్డిగా గుర్తించారు. మృతికి గల కారణాలను తెలుసుకొనుటకు గాను దర్శి పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కార్ బోల్తాపడి ఒకరి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: కారు బొల్తపడి ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తూర్పు వీరయపాలెం ఎస్‌సి కాలనికి చెందిన దర్నాసి చిన్న బాబు తన స్నేహితులైన మాలపాటి అనిల్, ఏడుకొండలు, యరమాల ధర్మారావు కలిసి యరమాల ధర్మారావుకి చెందిన ఇతి యస్ కార్ లో తూర్పు వీరాయపాలెం గ్రామ పొలిమేరకి వెళ్లి అక్కడ తమతో పాటు తీసుకు వెళ్ళిన మద్యం త్రాగి, అది సరిపోక మరలా బోట్లపాలెం వెళ్లి అక్కడ మద్యం కొని త్రాగి, తిరుగు ప్రయాణములో తమ ఊరికి బయలుదేరి వెళుతున్నారు. యరమాల ధర్మ రావు కార్ నడుపుతూ మాలపాటి అనిల్ డ్రైవర్ పక్కన ముందు సీట్లో కూర్చుని ఉండగా, దర్నాసి చిన్న బాబు కార్ వెనక సీట్లో కూర్చొని వెళ్తూ, మార్గమధ్యలో తూర్పు వీరయపాలెం గ్రామా శివారులోని రోడ్ మలుపు వద్దకు వచ్చేసరికి కారు నడుపుతున్న యరమాల ధర్మరావు కారును అదుపు చేయలేక రోడ్‌కి కుడి వైపున ఉన్న వరి పొలం లోనికి కార్‌ని పోనివ్వగా అక్కడే ఉన్న సిమెంట్ కరెంట్ స్తంభాని కారు ఢీకొట్టి కారు తిరగబడినది. ఈ ప్రమాద ంలో ముందు సీట్లో కూర్చున్న మాలపాటి అనిల్‌కి దెబ్బలు తగిలి పొలంలో ఉన్న బురదలో కూరుకుపోయి స్పృహ కోల్పో యాడు. దర్నాసి చిన్న బాబుకి తలపై చిన్న గాయాలు కాగా, డ్రైవర్ యరమాల ధర్మారావుకి ఎటువంటి గాయాలు కాలేదు. అంతటా చుట్టూ పక్కల వారు వచ్చి వారిని దర్శిలోని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని రాగా, డ్యూటీ డాక్టర్ గాయపడిన మాలపాటి అనిల్ ని పరీక్షించి చనిపోయినాడు అని చెప్పారు. ఈ ప్రమాద ముపై దర్శి పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాగరాజు కెమెరా క్లిక్ మంటే అవార్డు రావాల్సిందే




బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతి ఫొటో ఫెస్టివల్ 2025 , అమరావతి అభివృధి అన్న అంశంపై ఫొటోగ్రఫీ పోటీలను అమరావతి ఫెస్టివల్ సొసైటి వారు ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ (ఐ ఐ పి సి), ఫొటోగ్రఫీ అకాడమి ఆఫ్ ఇండియా (పి ఎ ఐ) సంయుక్తంగా జనవరి నెల 2025 లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలలో బాపట్ల జిల్లా బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్, పవన్ డిజిటల్ స్టూడియో అధినేత డా. పి .వి .యస్ నాగరాజు కు బెస్ట్ ఇమేజ్ అవార్డు, బంగారు పథకం లభించింది .ఈ అవార్డు ను విజయవాడ లో గల బాలోత్సవ్ భవన్ లో 18-01-2025 అనగా శనివారం నాడు జరిగిన అవార్డు ఫంక్షన్ లొ అమరావతి పెస్టివల్ సొసైటీ చైర్మన్ డాక్టర్.కె. పట్టాభిరామయ్య, ఫొటో కాంటెస్ట్ చైర్మన్ డాక్టర్ జి .సురేంద్ర చేతుల మీదగా అందుకున్నాడు .ఈ కార్యక్రమములో ఐ ఐ పీ సీ డిజిటల్, ఫొటో జర్నలిజం విభాగం చైర్మన్ తమ్మా శ్రీనివాస్‌రెడ్డి , గోళ్ళ నారాయణ పాల్గొన్నారు. బాపట్ల ప్రముఖ ఫొటోగ్రాఫర్స్ నాగరాజు ను అభినందించారు.

# ప్రజారోగ్యానికి పెద్దపీట: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి 35 మందికి రూ.63,30,330ల చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంతోషమే తన సంతోషంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, ప్రజల గురించి, రాష్ట్రం గురించి ఇంతగొప్పగా ఆలోచించే నాయకుడు మనకు దొరకడం నిజంగా ఏపీ ప్రజల అదృష్టమన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఎవరూ దిగులు పడాల్సిన పనిలేదని, గత ప్రభుత్వంలో మాదిరి ఎవరూ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఆస్తులు అమ్ముకోవడం.. అప్పులు చేయడం వంటివి కూటమి ప్రభుత్వంలో చేయాల్సిన పనిలేదన్నారు. ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు, పాలనాపరమైన సమస్యల పరిష్కారానికి ఎన్డీయే ప్రభుత్వం త్వరలోనే కొత్త పరిష్కార వేదిక ఏర్పాటు చేయనుందన్నారు. అందరి చేతిలో ఉండే మొబైల్‌లోని వాట్సాప్ ఫ్యూచర్ ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేలా వివిధ శాఖలను అనుసంధానిస్తూ, ప్రభుత్వం త్వరలోనే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకురానుందన్నారు. సాంకేతికను పాలనా పరమైన అంశాలకు జోడించడం ద్వారా ఇటు ప్రజలకు మేలు జరగడంతో పాటు, అటు రాష్ట్రాభివృద్ధి కూడా పరుగులు పెడుతుందన్నారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయాలన్నదే చంద్రబాబు కల



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతును రాజును చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల అని అందులో భాగంగా వ్యవసాయ రంగంను లాభ సాటిగా చేసేందుకు నూతన అదునాతన సాంకేతికతో కొత్త ఒరవడిని సృష్టించ బోతున్నారని రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని పూరిమెట్లలో మిరప పంటను శ్రీనివాస రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్రి మిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు వ్యవసాయంను పండుగ చేసేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఒక పక్క వ్యవసాయ రంగానికి, పనిముట్లకు భారీగా రాయితీలు ఇస్తూ మరో పక్క డ్యామ్‌లు ఏర్పాటుకు కృషి చేస్తున్నాడని అన్నారు. అందుకు నిదర్శనం పోలవరం ప్రాజెక్ట్ అన్నారు. గత వైకాపా హయాంలో రైతులు, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఈ నెల 18న పోలవరం ప్రాజెక్ట్ డయా ప్రామ్ వాల్‌ను బాబర్, ఎల్ అండ్ టి కంపెనీ లు మొదలు పెట్టాయని అన్నారు. జగన్ రెడ్డి పోలవరం ప్రాజెక్ట్ ను రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేసాడని అన్నారు. హిట్లర్ మంత్రి వర్గంలో గ్లోబల్స్ అనే మంత్రి ఉండేవాడని ఆ మంత్రి పని అల్ల చెడు, అబ్దాలను ప్రజలకు చెప్పడమేనని అదే విధముగా వైకాపా నాయకులు అబద్దాలు, అసత్య ప్రచారాలు మాట్లాడి ప్రజలు మోసం చేయాలని ప్రయత్నించు చున్నారని వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వ్యవసాయంను లాభ సాటిగా మార్చేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రయత్నిస్తున్నాడని అందులో భాగంగా వ్యవసాయ శాస్త్ర వేత్తలతో మాట్లాడి నూతన వంగడాలను తీసుకు వస్తున్నారని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన వెంట ఈ కార్యక్రమం లో మాజీ యంపిపి కోడిగా మస్తాన్, యంపిటిసి చింతల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకు లు యర్రబోలు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనగూడాల్లో అధికారులు పర్యటన





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చెంచుగిరి జన గూడెంలలో అధికారులు పర్యటన చేశారు. బొరగం శ్రీనివాసులు, చైర్మన్, పి.లావణ్య, డైరెక్టర్ టి.అనురాధ, డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ వారు ఐ.టి.డి.ఎ., శ్రీశైలం పరిధిలోని దోర్నాల మండలంలోని తుమ్మలబైలు చెంచు గూడెం నందు భోజనం ప్లేట్లు, కప్పుల తయారీ యూనిట్‌ని ప్రాజెక్ట్ అధికారి కె.వి.శివప్రసాద్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ అక్కడ భోజన ప్లేట్ తయారీ బాగున్నాయి. అని ఇది మార్కెటింగ్ మంచిగా చేస్తే లాభాలు బాగా వస్తాయ్ అని అక్కడ తయారీ యూనిట్‌లోని చెంచులకు సలహాలు ఇచ్చారు. అనంతరం మండలంలోని మర్రిపాలెం చెంచుగూడెంను సందర్శిం చారు. అక్కడ చెంచులతో ముఖముఖి చర్చ వేదిక జరి పారు. మర్రిపాలెం గూడెంలో మరమ్మత్తులు చేసిన గృహాల ను పరిశీలించారు. అలాగే అక్కడ చెంచులుఏటువంటి రసాయనిక ఎరువులు ఉపయోగించకుండా పండించిన మినుము, జొన్న పంటలను చూసి పరిశీలించి బాగా పండించారు. అని ఆ రైతులను మెచ్చుకున్నారు. అక్కడ పంటలు పండించటానికి విద్యుత్ సదుపాయం లేదనీ గిరిజన రైతులు ఇక్కడ సింగిల్ ఫేస్ కరెంట్ ఉందీ కానీ త్రిఫేస్ కరెంట్ సదుపాయం కల్పించమని వారి దృష్టికి తీసుకు వెళ్లారు. అందుకు చైర్మన్ మొదటి సోలార్ విద్యుత్ అందేలా చూస్తాము అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎ.సురేష్ కుమార్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రియాజ్ అహమ్మద్, బి.సి.ధనుంజ య, ఉద్యానవన అధికారి, చెంచు గిరిజన నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# గిద్దలూరు సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించిన ఉదయశంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు టౌన్ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ గిద్దలూరులోని పలు సమస్యలపై చర్చించి అందులో భాగంగా ముఖ్యమైన రాచర్ల గేటు రైల్వే బ్రిడ్జి గురించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వివరించడం జరిగింది. ఈ విషయం మీద స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రైల్వే కేంద్ర మంత్రికి తెలియపరుస్తానని అదేవిధంగా ఈ బ్రిడ్జి సకాలంలో పూర్తయ్యే విధంగా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.



## వెలుగొండ అఖిల గాండ్ల అన్నసత్రం నూతన కార్యవర్గం ఏర్పాటు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగొండ క్షేత్రములోని అఖిల గాండ్ల అన్న సత్రం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఏర్పటైంది. ఈ కమిటీ ఎన్నికలకు ముఖ్య అధికారులుగా తంగేళ్ల నాగభూషణం, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, వరికుంట్ల వెంకటేశ్వర్లు, భీమవరం పిచ్చయ్యలు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా ఆళ్ల చెరువు శ్రీరాములు, గౌరవ అధ్యక్షులుగా బట్టు రామారావు, బట్టు మహానంది బల్లవరపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా యేరువ కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దపాటి కృష్ణయ్య, కోశాధికారిగా ఆళ్ల చెరువు మోహన్ రావు, మహిళా కార్యదర్శిగా మాద సుభద్ర లను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు కుల బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన మన్నేపల్లి శ్రీనివాసులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు భక్తులకు ఆదివారం మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు మన్నేపల్లి శ్రీనివాసులును కుటుంబసభ్యులను స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త కె.చినఆదినారాయణ, భోజనదాత మన్నేపల్లి శ్రీనివాసులు కుటుంబసభ్యులు, పలువురు స్థానికులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



పొదిలి మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని బుచ్చెనపాలెం గ్రామంలో మల్లెల చిన్న కోటయ్య 70 సంవత్సరాలు అకాల మరణం. ఆదివారం రెడ్డి జేఏసీ డాక్టర్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు మల్లెల యోబు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించడమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం గిద్దలూరు పట్టణం, 2వ వార్డులోని రాజానగర్ లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి మంచినీటి బోరు ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో మంచి నీటి బోర్లు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బోనబోయిన చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు

## ప్రత్యేక పూజల్లో మన్నేపల్లి శ్రీనివాసులు కుటుంబసభ్యులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుటుంబసభ్యులు, స్థానికులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ కాంటెస్టో బాలాజీ మోహన్ కృష్ణకు బంగారు పతకం



వేటపాలెం, మేజర్‌న్యూస్:ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమరావతి ఫెస్టివల్ సొసైటీ వారు నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల అమరావతి అభివృద్ధి పై ఫోటోగ్రఫీ కాంటెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కాంటెస్టో వేటపాలెం స్టార్ స్టూడియో ఓనర్ బాలాజీ మోహన్ కృష్ణ కు లైటింగ్ అమరావతి అనే సబ్జెక్టు పైన తీసిన ఫోటోకి బహుమతి లభించడం జరిగింది. ఈ బహుమతిని 18 ఒకటి 2025 విజయవాడ బాలచోభంలో జరిగిన కార్యక్రమంలో బాలాజీ బహుమతి అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి అమరావతి ఫెస్టివల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పట్టాభి రామయ్య అమరావతి అభివృద్ధి ఫోటో కాంటెస్ట్ చైర్మన్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రఖ్యాత ప్రపంచ ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ రెడ్డి, కామ్రేడ్ జిఆర్కె గోల నారాయణరావు, రాష్ట్ర జల సమితి చైర్మన్ అక్కినేని బాపూజీ, అమరావతి సాధన సమితి సభ్యులు రాజేంద్రప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ బహుమతి ప్రదానోత్సవ సభలో ఫోటోగ్రఫీ విజేతలకు ఐదువేల రూపాయల నగదు ప్రశంస పత్రం బంగారు మెడల్ ఇవ్వడం జరిగింది.

## సిపిఎం గోడపత్రిక ఆవిష్కరణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వరిగచేను సంఘంలో ఆదివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం సమస్యలపైన రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కష్టజీవుల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శిగా 1964లో సి.పి.ఎం ఏర్పడిందని చెప్పారు. ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరులోని విఆర్ హైస్కూల్లో బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాదాల రమణయ్య, గౌస్‌బాషా, జహీర్, సుజాత, మాధవరావు, సరళ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్‌లో గంటవానిపల్లె, కొత్తూరులకు మూడో స్థానం



పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైయస్ఆర్ క్రికెట్ టోర్న మెంట్ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిధులగా విచ్చేసిన దర్శి నియోజకర్గం ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు బుచ్చే పల్లి శివ ప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలికులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, యర్ర గొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ చేతుల మీదగా దోర్నాల మండలం చెందిన కొత్తూరు-గంటవాని పల్లె టీం 3వ స్థానం కొత్తూరు గ్రామ నాయకుడు దొండేటి నాగేశ్వ రరెడ్డి టీం దక్కించుకున్నారు. దోర్నాల వైఎస్ఆర్సిపి మం డల పార్టీ అధ్యక్షుడు ఘంటా వెంకట రమణారెడ్డి, రాష్ట్రఇంజనీరింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మండలంలోని పెర్ణమిట్ట పరిధిలో గల కృష్ణ నగర్ 39వ డివిజన్‌కు చెందిన కొల్లా వెంకటేశ్వర్లుకు రూ.1,18,088లు విలువ గల చెక్కును ఎమ్మెల్యే విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దినేని చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో ధ్యాన నారాయణస్వామి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిగారి కొత్తపల్లి గ్రామానికి సమీపంలో నారకొండపై వెలసిన ధ్యాన నారాయణస్వామి దేవస్థానం నందు స్వామివారిని విశేష అలంకరణలు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం నిర్వాహకులు పాశం పెద్దక్క, తోట రామయ్య, పి.రామిరెడ్డి అధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగేంద్రస్వామి పుట్టవద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు దేవస్థానం నిర్వాహకులు భోజనవసతి కల్పించారు.

## శాఖ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని జ్ఞానం సంపాదించుకోవాలని గ్రంథాలయ నిర్వాహకులు జీ.వర్ధన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవటం నాకు ఇష్టం కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు చక్కగా వినియోగించుకున్నట్లు అని తెలిపారు. గ్రంథాలయం సభ్యత్వం చెల్లించి పుస్తకాలు ఇంటికి తీసుకెళ్లి చదువుతున్నట్లు ఆయన తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆదివారం పోలీస్ స్టేషన్లో ఆవరణంలో ఎస్ఐ వి.మహేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి.మహేష్. మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యం-ప్రతి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన కలిగించాలన్నారు. స్వచ్ఛత-శుభ్రతపై ప్రజలు నైతిక బాధ్యత వహించాలి, స్టేషన్ ఆవరణంలో మురుగు కాలువగట్లపై చెత్తను స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు.


HAPPY BIRTHDAY
DJ GARU
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
మండవ మురళీకృష్ణ
ప్రకాశం జిల్లా కమ్మసేవ సంఘం అధ్యక్షులు
గౌరవ అధ్యక్షులు, సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెం గ్రామానికి చెందిన కొండవీటి వెంకట ప్రసాద్ (34) వ్యక్తిగత పనులు నిమిత్తం రెడ్డిపాలెం వెళ్లి ద్విచక్రవాహనం పై తిరిగి వస్తున్న క్రమంలో ఆ మార్గంలో వెళుతున్న ట్రాక్టర్ తగిలి క్రింద పడటం వలన ట్రక్కు వెనుక చక్రాల కింద పడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చందోలు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యాజలి గ్రామం నుండి నిజాంపట్నం వెళ్ళు మార్గంలో రహదారి విస్తరణ చేయవలసిన ఆవశ్యకత ఉందని స్థానిక ప్రజలు వారి గోడు వెళ్లబోసుకున్నారు. ఈ రహదారిలోనే అనేక ప్రమాదాలు జరిగి ఉన్నాయని ఎంతోమంది ప్రాణాలు విడిచారని చెబుతున్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జవ్వాజి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పట్టాభి రామస్వామి దేవాలయం వద్ద తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ ఎన్నికకు బొంతల సుధీర్ పేరం ప్రసాద్ ఎన్నికల అధికారులుగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మాజీ ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు కస్పెట్టి వెంకట జగన్ బాబు వ్యవహరిం చారు. నూతన కమిటీ అధ్యక్షులుగా జవ్వాజి విజయ భాస్కరరావు వేణుగోపాలస్వామి దేవస్థానం అనువంశిక ధర్మ కర్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కసెట్టి రవికుమార్ ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి జనార్ధన్ రావు, ఆల్ ఇండియా ఆర్యవైశ్య సంఘం ఏపీ జాయింట్ సెక్రటరీ వాసవి సత్ర నెంబర్ దోగిపర్తి మల్లికార్జునరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, గాదంశెట్టి శేషగిరి రావు, వాగిచర్ల మోహన్ రావు, తుమ్మలపెంట సురేష్, నున్న సుబ్బారావు, చిన్న మనగొండ సుబ్రహ్మణ్యం, వెంకన్న, తర్లు పాడు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించాలి: డిఎస్పీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోనీ గ్రామాల లో నేరాలు తగ్గించే విధంగా ముండ్లమూరు పోలీసులు చర్యలు చేపట్టాలని దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ కోరారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా ఆదివారం ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీలు నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిస రాలను పరిశీలించారు. బ్రిటిష్ కాలంలో 1901లో నిర్మించిన పాత పోలీస్ స్టేషన్‌ని పరిశీలించి సెటిల్ బ్యాట్మెంట్ కోర్టుని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే నేరాలు తగ్గుము ఖం పట్టాయని గతంలో వ్యవ సాయ ట్రాన్స్ఫారాలు, పంపు సెట్లు, కేబుల్ వైర్లు ట్రాక్టర్ పెట్టెలు ఎక్కువగా చోరీలు జరిగాయని నేరస్తులను పట్టుకొ ని కోర్టులో హాజరపరచడం జరిగిందని. అప్పటినుండి నేరా లు తగ్గుముఖం పట్టాయని, స్టేషన్లో రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయని, పోలీస్ పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వై.రామారావు, ఎస్సైలు వై.నాగరాజు, ఎం.మురళి, మల్లిఖా ర్జున రావు, ఏఎస్ఐ వెంకటేశ్వర్ల రెడ్డి, హనుమంతరావు, రైటర్ బి.వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: వృద్ధుల సంరక్షణకు పట్టణంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చెయ్యాలని పట్టణ అభివృద్ధి సంఘం కార్యదర్శి సివి మోహన్‌రావు కోరారు. స్థానిక కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై, మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతుందన్నారు. కన్నబిడ్డలు కర్కశంగా ఉండి, జన్మనిచ్చిన వారిని వదలించుకోవాలని, కనీస అవసరాలు తీర్చకుండా నిరాదరణకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి పంపకాలు చేశాక, పెద్దవారిని శారీరకంగా, మానసికంగా హింసిస్తు కన్న బిడ్డలే బయటకు గెంటేస్తు న్నారని చెప్పారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆర్థిక, ఆరోగ్య రక్షణ, ఆస్తుల భద్రత కోసం ఉచితంగా న్యాయము అందించడం కోసము, తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2007 లో అమలులోనికి తెచ్చిందని గుర్తు చేశారు. దీనికి 2011లో రాష్ట్ర ప్రభుత్వము, 2019 లో కేంద్ర ప్రభుత్వము సవరణలు చేసి, వృద్ధుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలు, మనుమలు, మనుమరాళ్ళదే అని స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే వీలుంటుంది అన్నారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు జిల్లాస్థా యిలో కలెక్టర్ అధ్యక్షతన అప్పి లేట్ ట్రిబ్యునల్ ను, డివిజన్ స్థాయిలో ఆర్డీవో అధ్యక్షతన ట్రిబ్యునన్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిస్సహాయ స్థితిలోఉన్న వృద్ధులు పూర్తి వివరాలతో ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకుంటే, 90 రోజులలో వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి చట్టాన్ని తీసుకొ చ్చిన విషయం జిల్లా స్థాయిలో వృద్ధులకు తెలియక పోవ టం విచారకరమన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ ఇంకా ఏర్పడి దాదాపు 30 నెలల గడుస్తున్న పట్టణంలో ఇంతవ రకు సదరు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. వెంటనే వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం పట్టణంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళిని, ఆర్డీవో రామలక్ష్మిని కోరినట్లు తెలిపారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి దివంగత ఎన్టీఆర్: అన్నమనేని



అద్దంకి, మేజర్‌న్యూస్: రాజకీయ, సినీ రంగాల్లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచ్చుకున్న నేత దివంగత ఎన్టీఆర్ అని సాహితీ విశ్లేషకులు, జనచైతన్య వేదిక కన్వీనర్ అన్నమనేని వెంకట్రావు అన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బంగ్లారోడ్డులోని చిన్ని శాంత య్య''భవనం నందు ఆదివారం 'ప్రతిభామూర్తులు. మధుర స్మృతులు' సభ జరిగింది. ఈ సభకు అన్నమనేని వెంకట్రావు అధ్యక్షత వహించారు. 29వ వర్ధంతి సందర్భంగా ఆయన పేరుతో వేదిక ఏర్పాటు చేసి పలువురు కళాకారులను స్మరి ంచుకోవటం సంతోషం అన్నారు. ఈ సభకు కోనేటి అనిల్ కుమార్ ఆర్థిక సహకారం అందించారు. సినీనటులు కైకాల సత్యనారాయణ సినీ జీవిత విశేషాల గురించి వారణాశి రఘురామశర్మ వివరించారు. అనంతరం రంగస్థల కళాకా రులు టీ నరసింహారావును సత్కరించి జ్ఞాపిక అందిం చారు. కార్యక్రమంలో నిర్వాహకులు పీసీహెచ్ కోటయ్య, జ్యోతి చంద్రమౌళి, దివాకర్ దత్తు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళి,అనంతు కోటేశ్వరరావు, రాఘవరావు, భువనేశ్వరి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, లేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు



దర్శి, మేజర్‌న్యూస్: జైలులోని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయ వాది పరిటాల సురేష్ తెలిపారు. సబ్ జైల్‌లో ఖైదీలను ఆదివారం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది, పరిటాల సురేష్ కలిశారు. సబ్ జైల్‌లోని ఖైదీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు అందుతున్న న్యాయ సహాయం, న్యాయ వాది లేని వారికి ఉచిత సహాయం గురించి భోజనం గురించి ఆరా తీశారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియ చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ వెంకట రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుం టూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరిం తలతో నా పరిస్థితి ఉన్నత పాఠశాల ఆవరణం కోలాహ లంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1988 విద్యా సంవత్సరం లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం పండుగగా మారింది. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులైనటువంటి ఎన్సీ కృష్ణారెడ్డి, గర్రె శ్రీనివాసులను దుశ్శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలను అభివృద్ధి చేసినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్, చైర్మన్ వెన్న రాజారాంరెడ్డిని ఘనంగా సత్కరించారు. 1987-88 పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కొరకు 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి.

## పూర్వ విద్యార్థుల చేయూతతో వాష్ బేసిన్స్, వాటర్ టాప్స్ ఆవిష్కరణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 75 సంవత్సరాల వజ్రోత్సవ కార్యక్రమాలలో ఎస్ఎస్సి 1988-89 బ్యాచ్ విద్యార్థులచే ఘనంగా నిర్మాణం కావింపబడిన ఆధునిక డైనింగ్ హాల్ నిర్మాణం, విద్యార్థులకు మంచినీటి ఆర్వో ప్లాంట్ సౌకర్యంతో పాటు నూతన వాష్ బేసిన్స్ నిర్మాణం, టైల్స్‌తో పాటుగా టాప్స్ కూడా బిగించి ఈ రోజున ప్రారంభోత్సవం కావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ మాథ్స్ టీచర్ గర్రె శ్రీనివాసులు హాజరయ్యి 88-89 బ్యాచ్ విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 88-89 బ్యాచ్ సమన్వయకర్త పెరుమాళ్ళ కోటి మోహన్, గోసు శ్రీనివాసులు, కొంగని శ్రీనివాసులు, దొండేటి వెంకటేశ్వర రెడ్డి, ఏరువా వెంకటరెడ్డి, జవ్వాజీ వెంకటేశ్వర్లు, గోసు నాసరయ్య, జాన్ బనియన్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ ఈ వాటర్ టాప్స్‌ను వాష్ బేసిన్స్‌ను సురక్షితంగా ఉపయోగించాలని తెలిపారు.

## స్వచ్ఛభారత్‌లో ఎస్సై నరసింహారావు



కంభం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామో దర్ ఆదేశాల మేరకు ఆదివారం కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన కంభం ఎస్సై బి.నరసింహారావు రాష్ట్ర వ్యాప్తంగా చేప ట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగం గా కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలోని మొక్కలు, గడ్డిని తొలగించి పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రపరచి పోలీస్ స్టేషన్ అంటే ఎలావుండాలో చేసి చూపి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ల్యాబ్, ఎక్స్‌రే కార్యవర్గ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా లేబరేటరీ, ఎక్స్ రే కార్యాలయ నిర్వాహ కులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం ఎమ్మెస్సార్ కళ్యాణ మండపం లో కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా లీగల్ అడ్వైజర్ కుమ్మరబో యిన నాగేశ్వరరావు హాజరై నూతన కార్యవర్గ అసోసియేషన్ బై - లా లో పొందుపరిచిన అంశాలను క్లుప్తంగా వివ రించారు. ప్రెసిడెంట్ ఎం సురేష్, కార్య దర్శి సిహెచ్ కిరణ్ కుమార్ అసోసి యేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అసో సియేషన్ సభ్యులకు 10 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మీ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగన్న పాలెంలో జరిగిన జన్మదిన వేడుకలలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. సింగన్న పాలెంలో టిడిపి నాయకులు బొట్ల రాంబాబు, లక్ష్మీ కుమారుడు లిఖిత్ చౌదరి మొదటి పుట్టినరోజు వేడుకలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. లిఖిత్‌ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అశ్వీరాధించారు. ఈ కార్యక్రమంలో వివిద హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమారెడ్డి వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రచయితల సంఘం పూర్వ అధ్యక్షులు బి. హనుమారెడ్డి జిల్లాకు చేసిన సాహిత్య సేవ మరువలేనిదని సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. ఆయన 5వ వర్ధంతి సభ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృత్తిరీత్యా క్రిమినల్ లాయర్‌గా, ప్రవృత్తి రీత్యా సాహితీవేత్తగా జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ హనుమారెడ్డి జూనియర్స్ అనేకమందిని పిపిలుగా, ఏపీపీలుగా జడ్జిలుగా పదోన్నతులు పొందారని ఆయన సాహిత్యంపై అనేకమంది సాహితీవేత్తలు పిహెచ్‌డిలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్‌జాన్, ఆనందమయి సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి అన్ను విజయకుమారి, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్ళగుంట కృష్ణయ్య, అన్నమయ్య సంగీత సేవా సమితి అధ్యక్షులు ఐ.మురళీకృష్ణ, సాహితీసుధ కనిగిరి ప్రధాన కార్యదర్శి పాలూరి శివప్రసాద్, అమృతవర్షిణి అధ్యక్షులు కె.ఎస్.వి.ప్రసాద్, అధ్యాత్మిక ఉపన్యాసకులు చిలకపాటి రంగారావు, రచయితల సంఘం సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్, ఓరుగంటి ప్రసాద్, జానకిరామ్, హనుమారెడ్డి జూనియర్స్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా రాజీనామా చేయాలి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం చీమకుర్తి బస్టాండ్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో గోబ్యాక్ అమిత్ షా, అమిత్ షా క్షమాపణలు చెప్పాలి నినాదాలతో నిరసన కార్యక్రమం చేశారు. సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ ని అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని ఉల్లంగించడమే అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా ఎన్నికై రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కె. చిన్నపరెడ్డి, టి. రామారావు,సి.హెచ్. కొండయ్య,ఎన్.శ్రీను,పి. ఓబుల్ రెడ్డి, శంకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయరావు కుటుంబానికి మానవత ఆర్థిక సహాయం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం ఉల్లగళ్ల గ్రామంలో హరిజన వాడలో పునుగుపాటి విజయరావు మరణించారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు అని కడు మిక్కిలి పేద వాడు అని వారికి మట్టి ఖర్చులకు మానవత సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయాలని కోరగా సంస్థ స్పందించి రూ.5వేలు సహాయం చేశారు. అలాగే సంస్థలో డైరెక్టర్ రెడ్డిమాసు రాఘవులు కూడా తను స్వంతంగా మరో రూ.5వేలు సహాయం చేయటం జరిగింది. ఈ సహాయం సంస్థ చైర్మన్ దేవత వరప్రసాద్, రాఘవులు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, సంస్థ ట్రెజరర్ గొర్రెపాటి వేణు, సంస్థ డైరెక్టర్‌లు జైహింద్ రెడ్డి, సుశీల, బిక్షలా రెడ్డి, పొదిలి మానవత సంస్థ శాంతి కమిటీ సభ్యులు ఎద్దు నాగేష్, గ్రామ సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సంస్థ కార్యక్రమాలను పలువురు కొనియాడారు.

# అమిత్‌షాను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

### ఒంగోలులో వామపక్ష పార్టీల నేతల నిరసన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షా గో బ్యాక్ అంటూ వామపక్షాల ఆధ్వర్యంలో సాగర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షాకు ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. టిడిపి వైసిపి పార్టీలు పార్లమెంట్ సభలో అంబేద్కర్‌ని హేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేయడం కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లేనన్నారు వైసిపి టిడిపి పార్టీల మౌనం రాజ్యాంగానికి ద్రోహం చేసినట్లేనన్నారు. కూటమిలోని టీడీపీ, జనసేనలను, వైసీపీ పార్టీలు రాష్ట్రంలోని ప్రజల మీద గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా నాయకులు సర్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విజయవాడ పర్యటన ను దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అభిమానించేవారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్‌గా మారిందనీ, ఆ జపం ఏదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంతరకరమైన అమిత్ షా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా కేంద్ర బిజెపి వైఖరిలో మార్పులేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిపిఎంఎల్ నాయకులు లలిత కుమారి మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు అన్ని తరగతుల, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజాసంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని కోరారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాశం రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

### జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మధుసూదన్‌రావు, వాసుదేవరావు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు నగరంలోని రెవిన్యూ భవన్‌లో జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికకు సిహెచ్ సురేష్ బాబు, ఎస్‌కే మహబూబ్బాషా, పెంచల్ రెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరిం చారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అధ్యక్షునిగా పిన్నిక మధుసూదన్‌రావు, కార్యదర్శిగా ఆర్. వాసుదేవ రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా వి.కిరణ్ కుమార్, వైస్‌ప్రెసిడెంట్లుగా ఏవి రవిశంకర్, జి. రజినికుమారి, ఎన్‌వి బి.రాజేష్, కే.కాశయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామశర్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా ఎస్.రామ్ నారాయణరెడ్డి, ట్రెజరర్‌గా వి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా కే.కిషోర్‌కుమార్, కే.అశోక్, బీవీ సుబ్బారావు, శాంతి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా జె.శ్రీనాథ్, ఎస్‌కె షాజహాన్, డి వెంకటేశ్వరరావు, యం.గోపి, ప్రశాంత్ నాయుడు, మాధవరావు, చైతన్య ప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో కలెక్టరేట్ యూనిట్, ఒంగోలు, కనిగిరి, మార్కాపూర్ యూనిట్ల కార్య వర్గ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ సుహృద్భావ భావన తో, ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు గాను ఎన్నికల అధికారులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాశం జిల్లా రెవెన్యూ ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# పచ్చాకు కూలీలు ట్రాక్టర్, టిప్పరుపై ప్రయాణం చేస్తే చర్యలు: ఎస్ఐ




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జీవన ఉపాధి కోసం పనులు లేక వలస పనుల కోసం జిల్లా నుంచి పక్క జిల్లాలకు బతుకుదెరువు కోసం పనులకు వెళుతూ మీ ప్రాణాలను మీరే కాపాడుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర పేర్కొన్నారు. ఆదివారం పంట పొలాల్లో రైతులు సాగుచేసిన పొగాకు ఆకును కోసుకుని ట్రాక్టర్లు నింపి అదే డాక్టర్ పై కూలీలను కూర్చోబెట్టుకుని నడిపిస్తూ ఉండగా ఆదివారం జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర కంటికి కనబడింది దీంతో ఆ టాక్టర్ను ఆపి ముఠా అందరిని దింపి ఇటీవల మనం ప్రకాశం జిల్లాలోని పచ్చాకు ముఠా ఈ విధంగా వచ్చాకు తీసుకొని ఉండగా అదుపుతప్పి ముఠా కూలీలు మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాయని ఎస్ఐ మహేంద్ర మరోసారి గుర్తు చేశారు. వలస కోసం జీవన ఉపాధి కోసం పనికి వచ్చి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలకు లోకం విడిచి వెళ్లిపోవడం మీకు అర్థం కాదా అంటూ మీకు బాధ్యత లేదా అంటూ ఎస్ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకనుంచి ఎవరైనా పచ్చాకుముఠ చెందినవారు కోసినాకును ట్రాక్టర్లను నింపి ముఠా కూలీలు ఎటువంటి పరిస్థితిలో కూడా లోడ్ చేసిన వచ్చాకు ట్రాక్టర్ను ఎక్కకుండా వాళ్లకి ఒక ఆటోను ఏర్పాటు చేయాలని అలా చేయక పోతే ఆ పచ్చ ఆకు యజమానిపై ఆ ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు పద్ధతిగా చెబుతున్నాను వినండి మీ ప్రాణాలను మీరే కాపాడుకోవాలి అంతే తప్ప ఇష్టం వచ్చినట్టు లోడ్ చేసిన వాహనాలను ఎక్కడ ప్రమాదకాలు సంభవిస్తే చర్యలు కూడా కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేంద్రా విలేకరులతో మాట్లాడుతూ ఏ మండలంలో ఎక్కువమంది వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని కావున ముందు జాగ్రత్త కోసం రైతులు సాగుచేసిన పొగాకు యాజమాన్యాలు నిర్వాహకులు పచ్చ ఆకు ట్రాక్టర్‌పై ఎక్కించకుండా వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని మరోసారి గుర్తు చేశారు. చట్టానికి విరుద్ధంగా పట్టించుకోకపోవడం ఏమైంది అనుకోకుండా పద్ధతి మార్చుకోవాలని టాక్టర్ డ్రైవర్ల కూడా హెచ్చరించడం జరిగింది అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్లో ఆదివారం పూర్వ విద్యార్థులు విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేని దని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి 1981-1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం సుమారు 44 సంవత్సరాల ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. తమ గురువులైన ముత్తారెడ్డి వెంగల్ రెడ్డి తెలుగు టీచర్, కనిగిరి రామిరెడ్డి మాథ్స్ టీచర్, పట్నం సుబ్రహ్మణ్యం సైన్స్ టీచర్, పఠాన్ అమనుల్లా ఖాన్ డ్రిల్ టీచర్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి గురువులను సన్మానించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు వారి పిల్లలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామాల్లో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 31 వరకు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు బల్లికురవ వెటర్నరీ డాక్టర్ పి.మహేశ్వరరావు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేగ దూడలకు పాముల మందు, పశువులకు జలగ మందు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు, గొర్రెలు మేకలకు మశూచి టీకాలు, పెరటి కోళ్లుకు కొక్కెర వ్యాధి టీకాలు, పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించనున్నారు.ఇందులో భాగంగా మండలం లోని 20 తేదీ వెలమవారిపాలెం, కొత్తూరు,21 తేదిన కూకట్లపల్లి,గొర్రెపాడు,22 తేదిన కొప్పెరపాడు,యస్ ఎల్ గుడిపాడు, 23 తేదిన వైదన, కొమ్మినేనివారి పాలెం,24 తేదిన వల్లాపల్లి,అంబడిపూడి,25 తేదిన బల్లికురవ, గుంటుపల్లి, 27 తేదిన ముక్తేశ్వరం, చెన్నుపల్లి, 28 తేదిన కొప్పెరపాలెం, మల్లాయ పాలెం, 29 తేదిన నక్కబొక్కలపాడు, కొణిదెన, 30 తేదిన వేమవరం, కె.రాజుపాలెం, 31 తేదిన ఉప్పుమాగులూరు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గ్రామ స్థాయి పశు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే పశుపోషకులు, పాడిరైతులకు తెలియ జేశారని అన్నారు. పాడి రైతులందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా తమ పశువులకు తగిన వైద్య సేవలు పొందవలసిందిగా కోరుతున్నామ న్నారు. పశువులలో జలగ వ్యాధినివారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకాశాలు ఉన్నాయన్నారు.లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలు అరికట్టవచ్చునని ఆయన తెలిపారు.

# ఘనంగా కార్మిక కర్షక ఐక్యతా దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా ఒంగోలు సిఐటియు ఆఫీసులో ఐక్యతా దినోత్సవం జరుగుతుంది. రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ 1982 జనవరి 19న కార్మ, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరిగింది. దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెను విచ్చిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జై జయంతి బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు వేసుపోగు మోజస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం. అయ్యపరెడ్డి, కంకణాల వెంకటేశ్వర్లు, టి. తిరుపతిరావు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేశారు.

# పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై బి.శివరామయ్య వారి కార్యాలయం సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్, కార్యాలయపు ప్రాంగణమునందు గల వ్యర్థ పదార్థాలను తొలగించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మండల ప్రజలలో కార్యక్రమం పట్ల మంచి భావన వారు కూడా వారి నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకు నేందుకు అవేర్నెస్ తీసుకువచ్చారు. సిబ్బంది అందరూ కలిసి ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొక్కు నేరవేర్చుకున్న సామంతపూడి నాగేశ్వరరావు



పొదిలి మేజర్‌న్యూస్: మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు వారి ధర్మపత్ని లలిత కుమారి ఆదివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శ్రీశైలం మరియు బ్రహ్మంగారిమఠం దర్శించుకొని బ్రహ్మంగారి మఠంలొ 8వ తరం వెంకటాద్రి స్వాముల వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ముక్కును తీర్చుకున్నరు.

# రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పలికేలా చట్టం చేయాలి

## ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పలికేలా చట్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవన్లో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్రా వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడా వ్యాపారులకు రాయితీలు ఇస్తున్నారే తప్పా, రైతులకు సాయం అందించ టంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని దుయ్యబట్టారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని హర్యానా సరిహద్దుల్లో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న దలైలావ ఆరోగ్యం కాపాడాలని, 55 రోజుల నుంచి అమరన నిరాహారదీక్ష చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా మోడీ ప్రభుత్వానికి తలవంచి పనిచేస్తుందన్నారు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల ఎంతో నష్టమని, వారిని అడ్డుకోవాలని సూచించారు. మార్కాపురం నియోజకవర్గ ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి వి కొండయ్య మాట్లాడుతూ రైతు సంఘం సభ్యత్వం చేపడతామని గ్రామాలలోనే త్వరలో కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షులు సిగినం వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు, నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య, కృష్ణయ్య కే కొండలు, శ్రీనివాసులు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా యంత్రాలతో వరికోతలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలోగల త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం గణపవరం మేడపి ఎండూరివారిపాలెం కొత్త పాత అన్న సముద్రములు గుట్టల ఉమ్మడివరం వెల్లంపల్లి విశ్వనాథపురం గొల్లపల్లి సోమేపల్లి రాజుపాలెం కంకణాలపల్లి మరికొన్ని గ్రామాల్లో ముమ్మరంగావరి కోతలు జరుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలో గల వ రి.సాగు చేసిన రైతులందరూ ఒకేసారి నాట్లు వేసి ఒకేసారి పంట కోత దశకు వచ్చేసరికి కూలీలు తగినంతమంది ఒకేసారి కోతలు కోసేందుకు కూలీలు దొరకనందున యంత్రాలతో వరి కోతలు ప్రారంభించక తప్పలేదు. రైతుకు గిట్టుబాటు ధరలు కూడా అంతంత మాత్రమే ఉండటంతో దిక్కుతోచని స్థితిలో రైతులు యంత్రాలపై ఆధారపడి వరి కోతలు కోయిస్తున్నారు రైతులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం మండల జిల్లా వ్యవసాయ శాఖ యంత్రాంగాన్ని రైతుల స్థితిగతులను తెలుసుకొని అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేసి అన్ని విధాల రైతులు నాదుకోవాలని మండల రైతులు ప్రభుత్వానికి ఈ ప్రాంత పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

బాపట్ల మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక సిబ్బంది సహకారంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

# మహబూబ్ రాజేష్‌ను సన్మానించిన అబ్దుల్ కలాం ఫౌండేషన్



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ సభ్యు లు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ సహ కారంతో గుంటూరు డివిజ నల్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన పఠాన్ మహబూబ్ ని కర్లపాలెం అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# పొగాకు ట్రాక్టర్ల ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి: సిఐ



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : రైతులు ట్రాక్టర్లుతో పొగాకు తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకో వాలని ఒంగోలు రూరల్ సీఐ ఎన్. శ్రీకాంత్ బాబు తెలిపారు. ఆదివారం ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని మద్దిపాడు, నాగులప్పలపాడు, సంతనూతలపాడు మండలాలలోని ప్రజలకు రైతులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో పొగాకు కోత కోసి బ్యార్నీలకు ట్రాక్టర్ల మీద పొగాకుని తరలించడం జరుగుతుంది. ఆ సమయం నందు ట్రాక్టర్ల మీద ఎత్తుగా పొగాకుని తీసుకొని పోవచ్చు కానీ దానిమీద పచ్చాకు కూలీలను ఎక్కించుకొని కొంతమంది పోతున్నారు. ఈ మధ్యకాలంలో చాలా యాక్సిడెంట్స్‌లలో ఆ వెనుక తలుపు మీద కూర్చున్న వాళ్లు పడిపోయి చనిపోవడం జరిగింది. రైతులను కోరేది ఏమనగా మీ యొక్క పొగాకుని తరలించేటప్పుడు తప్పనిసరిగా వేరే ఒక వాహనంలో పచ్చాకు కూలీలను తీసుకొని వెళ్లవలసిందిగా కోరడమైనది. దీనిని ఉల్లంఘించి కూలీలను వచ్చాకు తీసుకొని వెళ్లే ట్రాక్టర్ మీద ఎక్కించుకొని వెళ్ళిన వెడల వారి మీద చట్టపరమైన, కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# జిల్లా గ్రంథాలయంలో 'చదవడం మా కిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని జిల్లా గ్రంథాలయంలో ఆదివారం 'చదవటం మా కిష్టం' కార్యక్రమాన్ని ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. తదుపరి పిల్లలతో నీతి కథలు మరియు మోటివేషన్ కథలు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది. ఈ సంధర్బంగా ఉపగ్రంథపాలకురాలు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించు కోవచ్చు అని అలాగే పుస్తకాలు చదవటం వలన మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి. ఇమ్మానుయేలు, యస్. అనిల్ బాబు, లక్ష్మి పాఠకులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: వ్యక్తి అదృశ్యంపై ఆదివారం మద్దిపాడు పోలీస్స్టేషన్లో కేసు నమోదు అయినట్లు ఎస్సై బి. శివరామయ్య తెలిపారు. ఎస్సై శివరామయ్య కథనం ప్రకారం టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఆత్మకూరు శ్రీనివాస్ ఒంగోలులో నివాసం ఉంటూ, గుండ్లాపల్లి పారిశ్రామిక వాడలో ఎమ్మెస్ గ్రానైట్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. సుమారు 8 నెలల క్రితం ఇంట్లో చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడని ఇప్పటివరకు ఎదురుచూసినప్పటికీ రాలేదని సదరు విషయంపై అతని తల్లి ఆత్మకూరి అంజమ్మ ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

# అమ్మ భగవాన్‌గుడిలో అన్నదానం



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు గ్రామంలో ఉన్నటువంటి అమ్మ భగవాన్ దేవాలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పరంజ్యోతి కల్కి సేవా సమితి సభ్యులు సౌజన్య దాసాజీ మాట్లాడుతూ ప్రతి నెల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటామని, కానీ ఈసారి పండుగ సందర్భంగా ఆ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహిస్తున్నా మని, పౌర్ణమి రోజున చేసేటటువంటి ఈ పుణ్య కార్యక్రమాలు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, శేషగిరిరావు, కళ్యాణ్, తేజస్వి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.